



Reg. No. M. 2580

92. [illegible]
~~Manubolu~~ P. O.
Nellore Dt.



జమీందారీ రయితుల ఆర్థిక సాంఘిక వ్యవసాయిక భాగ్యోదయమునకు.

సంపుటము ౨	శనివారము	౨౪—౯—౩౨	నెల్లూరు	సంచిక ౩

నరకతుల్యములైన సంస్థానములు!

—:o:—

రాజుల పతిత దుఃఖమయ జీవితములు.

—:o:—

భారతదేశమునందలి 563 సంస్థానముల [illegible]

[illegible]

—o—

ఎనిమిదిన్నర కోటి రూపాయల మొదలు వేయి వరకు వచ్చుబడిగల సంస్థానములు. వివాహములలో మితిలేని ధనవ్యయము. పాలితుల బానిసత్వము. అవినీతిదాయకములగు క్రూరమగు జీవితము [illegible].

వీటినే స్వల్ప పరిమాణములో జూచిన మన జమీందారులకు సరిగ సరిపోవును.

భారతదేశమున మొత్తము ౫౬౩ స్వదేశ సంస్థానము లున్నవి. వీటి విస్తీర్ణము ౬,౭౬,౫౯౫ [illegible] —౭౪. (౧౯౨౧-వ సం-పు జనాభా లెక్కల ప్రకారము.) అనగా భారతదేశపు జనసంఖ్యలో మైద [illegible]



[illegible] జనసంఖ్యగల [illegible] దాదాపు [illegible] సాంవత్సరికపు ఆదాయము 3,84,00,000 రూపాయలు.

సంస్థానముల విభాగము.

సంస్థానము లన్నియు రెండు తరగతుల క్రింద విభజింపబడినవి. మొదటి తరగతిలో [illegible] సంస్థానములున్నవి; రెండవ తరగతిలో [illegible] సంస్థానముల [illegible] గౌరవము లేదు.

[illegible] సంస్థానము

ఈ సంస్థానముల వైశాల్యములోను, జనసంఖ్యలోను, ఆదాయములోను, అధికారములోను చాల తారతమ్యము లున్నవి. అన్నిటిలోను పెద్దదైన హైదరాబాదు సంస్థానము దాదాపు ఇంగ్లీషుదేశమంతటి విస్తీర్ణము గలిగియున్నది. దీని జనసంఖ్య ౭౦ లక్షలు. సాంవత్సరికపు ఆదాయము [illegible] కోట్ల రూపాయలు. ఈ సంస్థానమునకు ప్రత్యేకపు నాణ్యములే కాక ప్రత్యేకపు తపాలాబిళ్లలు కూడ కలవు. దీనికి ౧౫,౭౦౫ [illegible]

(తరువాత 6-వ పేజి చూడుడు.)

కళాశాల వెంకటగిరిపాలన సంస్థాన పాలన ఒకటే

([illegible])

4-వ ఫారము, ఇ సెక్షను.

ఈ లేక 6 సంవత్సరములనుండి 4 వ ఫారము న ఉన్న విద్యార్థుల సంఖ్య హెచ్చుగా 5 వ సెక్షను ను తెరచిరి. అప్పుడు వానికి లభించు ఆదాయము నాశించియేగాని వారిసౌఖ్యమును తలపెట్టరేదు. ప్రస్తుతము 4 వ ఫారము, ఇ. సెక్షను [illegible] ఒక [illegible] గారు. [illegible] గారు. అధికారులయొక్క ఈ స్తిరమైన కార్యములను చేస్తున్నారు. [illegible] అన్నివేళ లయందు, ఇతర ఉపాధ్యాయులు, [illegible] [illegible] తిరుగుచుండును. [illegible] విద్యార్థులు [illegible] అడ్డ [illegible] చదువుచుండగా [illegible] ఆలోచింతుమాగాక.

"[illegible]" గాని, "[illegible]" గాని [illegible] విశాలమైన గది గాని నిర్మింపబడియుండును. [illegible] [illegible] మనకాశాలలో ప్రతి సంవత్సరము [illegible] [illegible] కలిగియుండును. [illegible]

[illegible] అంతకుముందే 3 [illegible] [illegible] ఎవరో [illegible] [illegible] తప్ప, [illegible]

[illegible] చెప్పుటకు అవకాశము. అట్టివారు కళాభ్యాసకుల తో పాటు వసారాలలో తినుచుండుటవలన [illegible] మాట్లాడుదురో కాలము గడుపలెను. [illegible] తెచ్చించి [illegible] తీర్పవలసెను.

విద్యార్థుల వసతిగృహము.(హాస్టలు.)

ఈ వ్యాసములో వసతిగృహ విషయమును గూర్చి గూడ వ్రాయుట చదువరులయందు [illegible] చేయవచ్చును. అసలు అతిముఖ్యమైనదే నప్పుడు ఇక వసతిగృహవిషయము చర్చ ఎందులకని వారుప్రశ్నించవచ్చును. వాస్తవములో కళాశాలను నిర్మించి పండ్రెండు సంవత్సరములైనది. యూనివర్సిటీ నిబంధనలప్రకారము వసతిగృహముతో కూడుకొనని కళాశాలకు నమ 'రెకగ్నిషను' నరద్దుచేయుదురు. భారతదేశమంతటను చిరస్మరణీయమైన సాడ్లర్సు కలకత్తా యూనివర్సిటి కమిషను రిపోర్టు నందున్న వసతిగృహములేనిదే కళాశాల నిర్మాణమును యూనివర్సిటి వారు ఆమోదించ కూడదని తీవ్రతీర్మానమును కావించియున్నారు. కళాశాలను నిర్మించునప్పుడు, యూనివర్సిటివారికి శేషగిరిరావు బంగళానుచూపి దానిని కొద్ది వారములలోపల ఒక గొప్ప విద్యార్థుల నివాసగృహముగా మార్చెదమని వాగ్దానమిచ్చి, తర్వాత స్వవచో వ్యాఘాతమొనర్చిన [illegible] యెంతయు పూజనీయులు. బయటి ఊళ్ళనుండివచ్చు విద్యార్థులు వసతిలేమిచే నీతిమార్గమును తప్పుచుండలేక, చదువుల వెనుకబడుట యొ సహజముగా ఘటిల్లుచున్నది. (సశేషము)

సూళ్ళూరుపేట తాలూకా బోర్డు సర్కిళ్ళ నియామకము.

సూళ్ళూరుపేట తాలూకాబోర్డు సర్కిళ్ళ నియామకము చాలావిపరీత పద్ధతులతో కూడుకొని యున్నది. యిని నియమించుటలో తలంపులేక ఒకరెడ్డిగారి యిష్టము ప్రోత్సాహ వారికప్పటి కనుకూలమని తోచిన విధముగా యేర్పరుపబడియున్నది. ఏ దృష్టిని బట్టిచూచినను, సరిపడుటలేదు. వోటుల సంఖ్యననుసరించిచూచిననూ యెగుడుదిగుడు జనాభానుసరించి పరిశీలించినను క్రమవిరుద్ధముగా నేయున్నది. యికపేర నిర్ణయ విధానము [illegible] రించి నియమించిరా అనిన ఒకరెడ్డిగారి స్వార్థపరులుగాను, తన పార్టీవారు మాత్రమే వచ్చుటకు వీలు గలుగునట్లు భావించి నియమించిరని అనుకొన వలసి యున్నది.

యిందులో వేనాడు సర్కిలు 270 ఓట్లు షుమారు 4 వేలా చిల్లర జనసంఖ్యగల వేనాడు సర్కిలు ఒకటి, సూళ్ళూరుపేట 1200 వోట్లుగలిగి షుమారు 12 వేలు జనసంఖ్య గలిగియున్నది. అదిమాపాను బట్టి చూచిన సూళ్ళూరుపేటను 3 సర్కిళ్ళుగా భాగించవలసియుండును. ఒకవేళ పంచాయితీ వున్నదని అనుకొందురా! వెంకటగిరి పంచాయితీకి మాత్రమే 3 స్థానములు తాలూకాబోర్డుకు యేర్పరచిరి. యిచ్చట మాత్రము ఆ పద్ధతినెందుకు యేర్పరచకూడదో తెలియకున్నది. యిదిగాక సూలూరుపేటకు రెండుమైళ్ళలో వుండునట్టియు ఒకప్పుడు సూళ్ళూరుపేట యూనియనులో వుండినట్టియు తోటపోలూరును, అచ్చటికి 6 మైళ్లలోనున్న కల్లూరు సర్కిలులో పెట్టివేసినారు. యిట్లే మన్నెముత్తూరు, అబాక, కొమ్మినేనిపల్లి వగైరా గ్రామములను సయితము కల్లూరు సర్కిలులోకే పెట్టినారు. యిక నాదెళ్లవారి ఖండ్రిక, యిలుపూరు, లింగంపాడు, తెల్లంపాడు వగైరా గ్రామాదులు సూలూరుపేటకు 2, 3, మైళ్ళలో వుండిననూ అచ్చటికి 7, 8 మైళ్లుండు దామా నెల్లూరు సర్కిలు చేర్చినారు.

యింకిటిలో తృప్తిపడక కల్లూరు సర్కిలును యాకశిరి జిల్లాబోర్డు సర్కిలులో చేర్చిరి. దామా నెల్లూరు సర్కిలును నాయుడుపేట జిల్లాబోర్డు సర్కిలులో చేర్చిరి.

సూళ్ళూరుపేట, అంతకుపైనవుండు సర్కిళ్ళను ఒక జిల్లాబోర్డు సర్కిలుగా చేర్చినారు. యిట్లొనరించుటకు ముఖ్యకారణము వెంకటనారాయణరెడ్డిని జిల్లాబోర్డుకు రానివ్వకూడదను పక్షమొకటి, తామే అన్నిపదవులు ఆక్రమించుకొన వలయునని పక్షమొకటి, కలసి పన్ని వ్యూహమనస్పష్టముగా నేగదో యేర్పడుచున్నది. తనకు సలుకుబడి పరిచయము గలట్టియు, తనపై విశ్వాసము ప్రేమగల గ్రామములను చీల్చి మూడు జిల్లాబోర్డు స్థానములకు పంచిపెట్టిరి. కాని తానొకటితలచ దైవమొకటి తలచు నన్నట్లు యెవరెవరి ఉద్దేశ్యములు యేవిధముగా పరిణమించునో యేరీతిగా ఫలించునో యెవరెరుగుదురు? యిప్పటికనుకూలముగా నుండువారు రేపు ప్రతికూలురుగా వచ్చును. యెల్లకాలము తమకృత్రిమ తలంపులతో ప్రజల మోసపుచ్చి ఓట్లుగైకొని సనమదాంధతతో ఒళ్ళుతెలియక కేవలము స్వార్థచింతతో ప్రజల ఆశయముల భగ్నమొనర్చి ప్రజలకుపకారము యెన్నడూ సేయుట యెరుంగక పెద్దపదవులన్నియు తమచేత నిరికించుకొని స్వార్థమును తృప్తించి పనులకై పాటుబడు పెద్దలను వెక్కిరించుచున్న

జమీందారీ రైతు.

శనివారము.

౨౪—౯—౩౨.

ఎన్నికలు.

జిల్లాబోర్డు, తాలూకాబోర్డుల ఎన్నికలు సమీపించుచున్నవి. అక్టోబరు తే 21 ది నామినేషననియు, నవంబరు తే 22 ది ఎలెక్షననియు తెలియుచున్నది. ఇందులో జమీందారు పక్షములన్ని పక్కలనుచాచి ఉరులొడ్డియున్నారు. వారికి దాసానుదాసులై యుండువారును, వారిచేతుల చిక్కియుండువారును, వారి తాబేదారులును, వారు బెట్టుబికెలను తీంగువారును తమతమపక్షముల లేపుచున్నారు. రామనందారెడ్డిగారి పక్షమున్నను, కుమారరాజాగారిపక్షమున్నను ఆదర్శములును, ఆశయములును రెండు ఒకే రీతున సహచరించును. రెడ్డిగారిని ఉన్నతాధికారమునతో పైకెక్కించి కొందిస్థానములన్నియు కుమారరాజాగారాక్రమించు కొనుచున్నారు. రెడ్డిగారిపలుకుబడిని అంతరింపజేసి తనకుదాసానుదాసుడుగా చేసుకొనవలయునను నదే సంకల్పము. కావుననే రెడ్డిగారును తనబలమును సైతము బెలిజయుంకోటల ముట్టడించుచున్నారు. రెడ్డిగారిపక్షమును విచ్ఛిన్నము చేయుటకు జాతియపక్షమును నడిపింప గల మోఘుడింకను రంగమున కానరాకుండుట శోచనీయము. జమీందారునకాపక్కలో బల్లె మేర్పడినది. జమీందారీ రైతుసంఘము తనపలుకుబడిని వినియోగించి తనపక్షమును గెలుపొందించుటకు పాటుబడనున్నది. కావుననే గత 10 మాసములుగా సంఘమునాల్కలు తెగగోయుటకు జమీందారు సంకల్పించుకున్నారు. భౌతిక బలమంతయు జమీందారుపక్కనే మొగ్గినది. అక్రమములకు జోహారొనంగినది. కాని ఈశ్వర బలములేదు. దానిని పొందజాలక పోయెను. శతాబ్దములాది అధికపతితమైన రైతుజాతికి యీశ్వరుడు చేయూతనిచ్చినాడు. ఆమహామహుని ఆశీర్వాదముచే సంఘము జీవింపగలిగినది. ఇకమీదట చావదు. చచ్చుట యీశ్వరోద్దేశముకాదు. ధర్మబలముగల సంఘమేదియు చావదు.

అట్టిసంఘమును చంపుటకు జమీందారుపూనుకొనుచున్నారు. ఈ సంఘమునకు పట్టుగొమ్మలగు వారిని సర్వబాధలకు లోను చేయుచున్నారు. కాని బాధలకు లోను చేసినకొద్ది ప్రజాశక్తి విజృంభించునని మా జమీందారుగారు యింకను తెలిసికొనకుండుట శోచనీయము. జమీందారులు 30 సంవత్సరములనాడె తామొకసంఘమును మద్రాసులో స్థాపించుకొనిరి. కార్యదర్శికి నెల 1 కి రు 400 ల వేతనమిచ్చి తమకార్యముల చక్కబెట్టుకొనుచున్నారు. అట్లే రైతులు సైతము తమబానిసత్వమునుండి వెలిబడుటకును, కొంపలగుల్లలజేయు హెచ్చుపన్నులు, కోర్టుఖర్చులు, లంచాలదోపిళ్ళు అక్రమసెస్సులు, దాస్యభావాలచే కుంగదీయు దురాచారములు, వీటిని రైతుదాటుటకే సంకల్పించుచున్నారు. ప్రతిపక్షులు క్షుద్రభావములచే అడ్డులుగల్పింతురుగాక; బాధలపెట్టుదురుగాక, స్వార్థపరులు చీలిపోదురుగాక, అన్నదమ్ములకు భేదములకల్పింతురుగాక, ఈ నూతనోద్యమము చావదు. ప్రభుత్వదృక్కులు సైతము యీపతితజాతిపై ప్రసరించుచున్నవి. రైతు సోదరులారా! లోకలుబోర్డుల ఎన్నికలందు మీసంఘపక్షమున నిల్చినవారిని గెలిపింపుడు. వెనుకశాసనసభలలో ప్రజాపక్షమునసమారుటకే జమీందారులు లోకల్ బోర్డులాక్రమించుకొనుట. ఉక్కృత్రిమ సంకల్పమును రూపుమాపకున్న రైతులు అధోగతికి పాలుగాక తప్పదు.

మహాత్ముని దీక్ష.

గాంధిమహాత్ముడు ప్రాయోపవేశదీక్షప్రారంభించి నేటికి 5 దినములు. అప్పుడే లోకమంతయు కల్లోలమైనది. షరతులమీద తన్నువదలుటకు మహాత్ముడు సమ్మతించలేదు. మహాత్ముని సాధ్వీమణిని సైతము ఎఱవాడ చెరసాలకు తెచ్చిరి. నాయకులు మాట్లాడుటకు అనుమతించుచున్నారు. అంబేద్కరు సైతము వెళ్లి మహాత్మునితో మాట్లాడెను. రాజీకుదురు సూచనలు గన్పడుచున్నవి. దేశమంతయు అస్పృశ్యత రూపుమాపుటకు పూనుకొనుచున్నది మరొకమాటు మహాత్మునిపలుకుబడి ప్రపంచము గుర్తించుటకే ఈ త్యాగయజ్ఞము ప్రారంభమైనది.

వెనుకఘాతములతో కలసివమని స్వలాభా స్వప్నములతో తొలలాడు అధ్యక్షులను ప్రజలు విశేషభావము గ్రహించినారని తెలుపుటకు సంతసించెదను. యింకను లెక్కనవారు సయితము యెన్నికలకు పూర్వమే గ్రహించెదరని నమ్ముచున్నాను. యీ ప్రయత్నములలో అరికేరి సర్కార్ గందరగోళము చేసి అవినీతికరమైన కులతత్వముల పెంచి తమ ఉద్దేశ్యముల నెరవేర్చుకోదలచిన యెడ్డరు పెద్దలకు మాత్రము అటు తాలూకాబోర్డుకు గాని యిటు జిల్లాబోర్డుకుగాని అచట అవకాశమే లేకపోయినది. కాని యింకా ఒక్క బొంగరము అర్ధప్రాణముతో తిరుగుచున్నది. శీఘ్రముగా పడిపోక తప్పదని పెద్దలు అనించుచున్నారు. కృత్రిమములు కూలుగాక పాపము శమించుగాక ఓం-శాంతిః-

(పాంచజన్యం.)

ఎలెక్షన్ ముచ్చట్లు.

విమర్శకుడు.

ఈమారు బహుతమాషాగా వుండేట్టున్నవి, ఎలెక్షన్ హడావిడులు. జమీందారీ రైతు సంఘం వారి మూలంగానే వాళ్ళంతా ఎలక్షన్ దానికి ఎక్కటుసాకర్ల బాకాలూదుతున్నారు.

తాలూకాబోర్డుల సంగతెట్లున్నా, జిల్లాబోర్డుకు మాత్రం వీరిని రాకుండా చెయ్యాలని ప్రయత్నం. అప్పుడే ఎలక్షన్ చివాగాడ ఓపిక కేశారట. ఈ ఖజానాకు అడవికోరను ఖజాంచీగాఏర్పాట్లు చేస్తారట. పారేసిన మొన్నటిలెక్క, ఇది, రెండు కలిపి ఒకేమాటు సున్నాలు చుట్టడానికి.

సంస్థాన లెక్కలు కట్టిపెట్టి అందర్నీ ఎలెక్షన్ డ్యూటీమీద నియమిస్తారట.

ఇద్దరు పేష్కార్లు పంతాలేసుకొని ఒకరొకరు మించేట్లు పనిచెయ్యాలని రంగానికి దూకారు. దక్షిణఖండం పేష్కారు, జిల్లా జమీందారీ రైతు సంఘ కార్యదర్శి వెంకట్రామరాయణరెడ్డిని జిల్లాబోర్డు స్థానానికి రాకుండా చెయ్యాలని సర్వశక్తుల వినియోగిస్తున్నాడు. వెంకటనారాయణరెడ్డిగారు కట్టవగత్యంలేని కిస్తుమొత్తాన్కి యడ్వాన్సు డిక్రీలు పొందిన ఆతనిమీద ఆతనితమ్మునిమీదకూడ అరెస్టువారంటు పెట్టించాడు. పూర్తి సేద్యపుదినాల్లో అతన్ని, అతనితమ్ముణ్ణి పూళ్లోలేకుండా చేశాడు. ఇరువై యకరాలకు వెదికినవారు యుండిపోయింది, పండిన రాగి కోతనిల్చిపోయింది, పత్యానికొచ్చిన నీలికోత ఆగిపోయింది. ఇంకెంతకష్టపరచినా లాభాచీపడి సంఘాన్ని గోతిలో తోయనంటాడు, ధీరుడైన యువకరెడ్డి. ఈ త్యాగమంతా ప్రచారంగా పనికొస్తుంది రెడ్డిగారికి. ప్రతిపక్షులకు ఏవగింపుకు పనికివస్తుంది. కంట్రాక్టు పనుల ఆశతో అతనితో పోటీచేయడానికి పూనుకొంటున్నారు. కొందరు స్వార్థపరులు రాజాగారి ప్రోత్సాహంతో.

ఉత్తరఖండం పేష్కారు, వెంకటగిరి జమీందారీరైతు సంఘాధ్యక్షుడు గురప్పనాయుడుగారి మీద పోటీచేసుకొన్నాడు. శేషురెడ్డికి నారిపోసిన మంత్రాలన్నీ నూరాడు, అధ్యక్షపదవి వదులుకుంటే కుబేరుడి అమ్మామొగుణ్ణి చేస్తానన్నాడు. కల్పించిన మిత్రభేదం పాచికలన్నిట్నీ అణచేస్తానన్నాడు, కాని వెలందిడ్డలాంగలే. పేష్కారుకు కోపమొచ్చింది. విశ్వరూపందాల్చారు. తీవ్రప్రచారాల్నింత ఉధ్ఘాటన చేస్తున్నారు. ఎవరు మొగ్గ పేష్కారే జిల్లాబోర్డుకు పోటీచేస్తాడట నాయుడుగారితో. వెలందిడ్డే గెలుస్తాడో? అగపడిడ్డ గెలుస్తాడో? కాలం నిర్ణయిస్తుంది.

* * *

అభ్యర్థులు, మొక్కుబళ్ళతో, వడ్డికాసులతో కొండెక్కుతున్నారు. దేముడి సుదర్శన ముద్రపడితే చేగాని గెలుస్తామో? గెలవమో? అనేఅపనమ్మకంతో. స్వంత ధర్మాలక్రింద అంగీకరించిన వారినంతా కలగొరగించి, పంగనామాలు పెట్టి ద్రిష్టి బొమ్మలన్నా చేస్తున్నారట. వారికి నాయకుణ్ణి చేశారు ముసుగొన్న యీమారి. వచ్చినవారికంతా యీలాంటి ప్రమోషన్లు తప్పవనుకొంటున్నారు, భక్తకోటి.

* * *

మొన్న కుమారరాజాగారు నాయుడుపేట వేంచేశారు. ముందుగా వారొస్తారని అలంకరించి పెట్టారు. అభ్యర్థులవంతా గుంజలకలంకరణా రంగం అనిందారట. అరెస్టువారంటులతో ప్రజలకంతా కంఖావాదాలూదారంట ఏర్పాట్లన్నీ సక్కపరిచాలని కలుసుకోబోతుండగానే శ్రీవారు వేంచేశారు. స్వపక్ష అభ్యర్థులతో సరసప్లాపాలు. పరపక్షీయులతో చెడిని విరుపులు, అనిర్వార్య వత్రియులతో అన్యోక్తులు. ఎట్లాయితేనేం పోయినవారికంతా దర్శనమిచ్చింది. జ్ఞానస్నానమివ్వవలసి కోరినంతా 17 తేదికి సిద్ధపెట్టమని వాయిదా వేసుకొని వెళ్లారట. అరెస్టువారంట్లు పిల్లతెమ్మెరలొచ్చాయట, దానికి శ్రీవారు విముఖత జూపి క్రిందివారిని దబాయించారట నలుగురిలో. కాని అవి అప్లైజరుగుచున్నవి. దీన్ని బట్టి అంతరార్థము గుర్తించవచ్చు. సెల్లాల్లో చెల్లపిల్లపాపుకుపోయి వస్తువుకోరితే గాలివానకు చెడిపోయిన వస్తువు తీసలగడతాడు అంగట్లో హనుమనుడు. కనుక్కొని అడిగితే హనుమణ్ణి బండబూతులు తిడుతాడు. చెల్లపిల్ల చూచినోళ్ళు నిజమేనను కుంటారు. ఈ ఆట్లోసరం హనుమడికి రెండు రూపాయజాస్తి లీజం ఈ విధంగానే యుంది మా కుమారరాజాగారి దబాయింపు. యెట్లయితేనేం యథార్థం దాగుతుందా?

—:o:—

ఎలెక్షన్ వృత్తాంతాలు

నెల్లూరుజిల్లా లోకల్‌బోర్డు ఎలక్షన్.

నామినేషన్లు—అక్టోబరు 21 తేది-
ఎలక్షన్లు...నవంబరు 23 తేది-

ఓటర్ల ఆక్షేపణలు.

ఓటర్లను గూర్చిన ఆక్షేపణలు 15 తేది నుండి జరుగుచున్నవి. 24 తేదితో పూర్తికావచ్చును.

క్రొత్తఓటర్ల పెరుగుదల

క్రొత్తగా ఓట్లను పెంచుటలో పూర్వపాలెం, వేపాడు, ప్రాంతాలు జిల్లాలో మించుకపోట ఉత్సాహం ప్రాంతపు జాబితామీద దావాపు అంతా ఆక్షేపణపెట్టారట.

గవర్నమెంటు, జమీందారీ

గవర్నమెంటు గ్రామాదులలో కొలదారులు కూడ ఓటర్లుగా చేరవచ్చునన్నారు. జమీందారిలో చేరకూడదన్నారు. అందువల్ల గవర్నమెంటు భాగాలు హెచ్చుటకును, జమీందారీ భాగాలు తగ్గుటకును కారణమైంది.

తప్పునంబరుపై ఆక్షేపణ.

చెంగల్‌పట్టు జిల్లా భూస్థల వల్లాంకాపురస్తులున్నా, నెల్లూరు జిల్లాబోర్డు కంట్రాక్టు దారులున్నా, జమీందారుకు విశ్వాసులున్నా అయిన కె. సుబ్బరామిరెడ్డిగారికే పేరు నెల్లూరు జిల్లాలోచేర్చిరి. వారు యీ జిల్లాలో పుట్టినవారు కాదనియు, చెంగల్‌పట్టు జిల్లాలో కూడ వీరికిపట్టా లేదనియు కాన వీరు ఓటరు కాజాలడనియు అక్షేపణ పెట్టిరి. యీ ఆక్షేపణ అంగీకరించిరిగాని, వేనాడులోవీరిని ఓటరుగాచేర్చిరి.

ఎస్టేట్సు ల్యాండు బిల్లు.

ఎస్టేట్సుల్యాండు ఆక్టును సవరించుటకు ప్రతిపాదింపబడిన బిల్లును వివాదించుటకై యేర్పడిన సెలెక్టు కమిటీవారు తే 26, 27, 28 దులందు సమావేశమై కొన్ని సెక్షన్లు ముగించిరి. మరల యీవారము 31 తేది నుండి సమావేశమై పూర్తిచేసెదరు అక్టోబరు తే 31ది న సమావేశముకాబోవు మీటింగులో యీబిల్లు రిపోర్టు చర్చించబడుటకు సిద్ధముగానుండును.

చెలసానిసత్యనారాయణగారుప్రతిపాదింప దలచుకొనినబిల్లు యింతవరకు ఉపపాదింపబడలేదు. రాగల అక్టోబరు మీటింగులో ఉపపాదనకు సెలవొసంగుటకు అడుగబడును. ఈలోపలనే ప్రభుత్వమువారా బిల్లును గజట్‌లో ప్రచురించినయెడల, సెలవొసంగవలసిన తీర్మానములేకనే, సెలెక్టు కమిటీకి పంపవచ్చును. ప్రభుత్వమువారు గజట్‌లోవేయుటకు అంగీకరించలేదని తెలియుచున్నది. అట్లయినచో, అక్టోబరు మీటింగులో ఉపపాదనకు సెలవొసగి కాని, సెలెక్టుకమిటీకి యింకొక మీటింగులో పంపవలయును.

నచ్చకపోతే నేనేమిచేసేది?

—:o:—

భక్తకుచేల నాటక ప్రదర్శనం.

ఇప్పుడు ఆంధ్రదేశంలో ప్రదర్శిస్తున్న నాటకాలకు సంతోషమేకాని ఒకట్టిగూడ బాగుండక ప్రహసనాలు మనవారి విజ్ఞాన దారిద్ర్యాన్ని చాటుతున్నవేమో యనిపించేదాం. మునుపు నేను వ్రాసినట్లు కుచేలుణ్ణి భక్తుడుగా చేసి దారిద్ర్యపు మహానుభావుడుగా కొట్టినాడు పరమభక్తుడనిపించిన కవిగారు. ద్రుపద మహారాజు చిన్ననాటి స్నేహితుడు ద్రోణుడిని పరిచి పోయి అవమానపడినాడు. దీంట్లో అట్లుగాక మహాఆదరముతో శ్రీకృష్ణుడు నేస్తపు మధుర ఫలాలను అందరికీ చవిచూపినాడు; ఇక కుచేలుని పెనిమిటి మరువని కృష్ణశీమయుడైన దౌర్భాగ్యుడు ఇట్టిసౌభాగ్యత, అభిమానాలు భక్తిగా చేరవు. పోషణకు గానరాని అంశాన్ని యుక్తివిగారు తీసికొని పెంచి మనిషినిచేయబోయి కోతినిచేసినట్లు చేశారు; ప్రారంభించిన భక్తిమార్గంలోనే కథను నడపను శక్తిచాలక మరల భాగవతం విధానానికి చివరకు వచ్చి అపద్యాలనే పఠించినాడు. పోలీసువారి పోరు వల్లనైతేనేమి "సాంబమూర్తి-యాలాటి-" పద్యాలు పోవడం ముదావహమే!

శ్రీకృష్ణభగవానుడు లోకానికి చాటిన మహోజ్వల గుణరాశిలో యీ స్నేహము ఒకటి. దానిని కవి పాడుచేశాడు. ఇట్టి అనురాగ ఘట్టాలు నెపోలియన్ చక్రవర్తి జీవితంలో చాలావున్నాయి.

కామ పశుత్వాన్ని అణచుకోలేక-చాకలేక నే సిగ్గులేకుండా కుచేలుడు బిడ్డల కనేటట్లు చేసి, బాధలు బిడ్డల పూర్వకర్మఫలమనడం అవివేకపుకలువాయి వేదాంతం. అతిథిపూజ దొడ్డదేగాని, ఆకటవచ్చే బిడ్డకు నోరుకొట్టి దొంగతనాన్ని తిరుగుబోతులకు పెట్టడం-మంచి సూత్రాలమవ్యలం. ఆదిసూత్రోద్దేశం అంతరించి యిప్పుడు ప్రతిదానికి యిట్టి విపర్యయమే కలిగివున్నది. ఇట్టి అసంగత అకాల అరామణీయక నైతికసూత్రాల అనవసరంగా చొప్పించినాడు.

ఇక నారదుడు లేనిది మనవారి కథల చిక్కులు విడవు. యీ గాయకుడు కవి పనిని సులభించేస్తాడు. ఇదీ కవిగారి నవటలెలివినే చూపుతుంది మనం కథనంతా చూస్తున్నాముకదా! నారదుడు-యిప్పటి పోలీసువారు వాయిదాలను వెన్నాడినట్లువస్తూ "ఆహా! ఎంతమహిమ!" అని భోగాతాలలో హాస్యగాడే యాదిరి వ్యాఖ్యానాలు కలిగించడం ఎందుకయ్యా?

ఇక మోహినీ ఘట్టం అనవసరం- మనుచరిత్రలో కొంగలించుకొన్నది. నాటలిస్థాదాకనే!

ఇక మిగిలిన పద్యాల సంగతి:

అప్పంతేని తోకలు అంటించిన యింటికా కంటగింపుగానే పనిగావున్నది దాన్ని-ఒక ప్రహసనము పట్టుకొనివచ్చి నో- హొటల్ ఫోర్త్ క్లాస్ సర్వెంటు' యిదరాంకిత కవి సుబ్బారావు-గారు పోసుకున్నా. (అంటే అర్థం?) అని ప్రకటించడం, అయినదేదో చేయడం, పోయినవారు ఏదో చూడటం జరుగుతున్నది. మిన్నటి నాటకంలో నావేగాని ఏవీలేదు-అందు లేనిపాట అందరూ పాడినారు. నారదుడిది కేసురా శృంగారి. కుచేలుడిది ఓమతోకి గంట కష్టం.

బిడ్డ అక్కరలేని వంశవృద్ధినైనా కుచేలుడు, పెండ్లాము పసితల్లులు బలిసివుండినారు-బహుశా పిల్లలకు పెట్టకుండా పిండుకొంటున్నారు గాబోలు-యిన్ఫాంటి డిస్ కేరిటీలను కనబడకుండా కేవలం సాధ్యమైతే చాలా బాగుండు! ఇక రంగు వేసుకోవడంలో ఒకరుమానితే ఏమీబాగుండదు-రంగువ్యక్తిని మనుగడ చేసేదానికి చాలాసహాయపడే ఒకవిధమైన మాస్కు. అదిలేకుంటే దరిద్రుడే గాని కుచేలుడుగా కనిపించ లకపోవడం. దొరసానిని సిగ్గువెండ్లిచేసుకొన్నాడేమి? అని అనిపించింది నాకు.

పాటకు స్వరౌచిత్యం వుంచుటబాగు! మనవీధిభాగవతాలలో దమయంతి దప్పి అనుసరించి పెట్టలేనని అంటూ నేరవనారి కేకలట్లుగా వినుకుంటున్నది. అట్లనే రాఘవుడు చస్తూ కష్టమైన సంగతులువేసి పాటలుపాడటం స్వారస్యంగాలేదు.

మోహిన్ని తనపాత్రను బాగానే చేసింది. మాటలు సహజంగానేవుండినవి కాని, పాటలను వెళ్ళగించడంలోమాత్రం ముఖఅందం వంకలుపోయింది; యీ రాని పాటల మానితేనే బాగుండు!

ఇప్పటికే దీర్ఘమైనది-ఇక సెలవు.

పాలికుడు.

పిఠాపురం తాలూకాబోర్డు.

పూర్తి జమీందారు స్వాధీనమగుట.

తూర్పుగోదావరి జిల్లాబోర్డు పిఠాపురం తాలూకాబోర్డు, ఎన్నికలు నే 17 వ జరిగినవి.

పిఠాపురం తాలూకాబోర్డు 12 స్థానములలో 11 రాజాగారి యిలాకా వారాక్రమించిరి.

జిల్లాబోర్డు స్థానములు 4 కి రాజాగారి దివానుగారి 1, తాసీలుదారు 1, సెక్రటరీగారు 1, రాజాగారి గ్రామమునసబ్ 1, నాలుగును వారే ఆక్రమించుకొనిరి.

(మావిలేఖరి.)

ఆంధ్ర యూనివర్సిటీ సెనేటు ఎన్నికలు.

నెల్లూరియభ్యర్థులు.

సెప్టెంబరు 1932 సెప్టెంబరులో గ్రాడ్యుయేట్లచే యెన్నుకొనబడు 13 సభ్యుల స్థానములకు, కోస్తాజిల్లాలకు 35 గురు నిలచిరి. అందులో నెల్లూరువారు ఇద్దరు. ఎన్నికల ఫలితములు నిన్ననే యూనివర్సిటీవారు పత్రికలలో ప్రకటించిరి. ఉభయులు ఓడిపోయిరి. శ్రీయుత గుర్రం సుబ్బరామయ్యగారికి 42 ఫస్టుఓట్లును, శ్రీయుత బెల్లపు హనుమంతరావుగారికి 35 ఫస్టుఓట్లును వచ్చినవి.

ఈ సెనేటు ఎన్నికలలో ప్రత్యేకముగా నెల్లూరి యభ్యర్థులకు నెల్లూరిజిల్లావారు తప్ప ఇతరజిల్లావారు ఓటు లొసగుట యసంభవము. శ్రీ సుబ్బరామయ్యగారు మొదట తమయభ్యర్థిత్వమును వెల్లడిచేసిరి. బి. ఏ. ఆనర్సు పరీక్షలో ఆంగ్లభాష్యమునందు కీర్తితో ఉత్తీర్ణులైన తర్వాత, 10 సంవత్సరము లనుండి మహిళా కళాశాలయందు ఆంగ్లోపన్యాసకులుగా నున్నారు. అనుకూలభాషయేగాక, ఆంధ్రగీర్వాణము లందును కళాప్రపూర్ణుల వారివద్ద చక్కని పాండిత్యమును సంపాదించిరి. కాళిదాసుని మేఘసందేశమును అనువదించిరి. నెల్లూరి వర్ధమాన సమాజముచే చాలకాలము కార్యదర్శులుగ నున్నారు. మద్రాసు ఇంటర్మీడియటు పరీక్షలలో ఆంగ్లభాషా పరీక్షకు ప్రధాన పరీక్షకులుగా నుండిరి. నిగర్వ. అతిసాధుస్వభావుడు. కళాశాలోపన్యాసకులగుటచే విశ్వవిద్యాలయ విషయ మతిలో వాసక్తిగొని సేవచేయుచుండెడివారు. శ్రీ. వు. హనుమంతరావుగారు న్యాయవాదులు. ఇదివరకు విశ్వవిద్యాలయ సేవలో గాని పాల్గొన్నవారుకారు. శ్రీ సుబ్బరామయ్యగారు తమయభ్యర్థిత్వమును తెలియజేసిన తర్వాత చాలకాలమునకు, వీరుతాముగూడ నిలచెదమని వెల్లడిచేసిరి. ఐకమత్యము లేకపోయెను. నెల్లూరిలోని వోట్లు చీలిపోయెను. చివరకు ఇద్దరును ఓడిపోయిరి. శ్రీ. వు. హ. రావుగారు ఎన్నికలదినమునకు వారము ముందైనను తమయభ్యర్థిత్వమును ఉపసంహరించుకొని యున్నచో, శ్రీసుబ్బరామయ్యగారు జయమొందెడివారు. నెల్లూరునకే పరువుదక్కి యుండును. ఇకనైనను, మన విద్యావంతులు ఇట్టి సమయములందు విశాలభావమును చూపుదురుగాక.

(నెల్లూరు అభిమాని)

నరకతుల్యములైన సంస్థానములు

(మొదటిపేజీ తరువాత)

కలవు. ఇవి యిట్లుండ వీట్ల ప్రాంతములలో నతి చిన్నవైన కొన్ని సంస్థానము లున్నవి. వీని విస్తీర్ణము మూడు నాలుగు చదరపు మైళ్లకు మించియుండదు. వీని ఆదాయముగూడ రు. ౧,౦౦౦ కన్న యెక్కువగా నుండదు. ఇవి అధికారములగూర్చి విచారించిన్న, కొన్నిసంస్థానముల కాంతరంగిక పరిపాలనలో సర్వాధికారము లున్నవి. మరికొన్నిటికి సన్నలు పనులుచేసుకొనుటకన్న వేరేమియు అధికారములేవు.

సర్వసాధారణముగ సంస్థానములకన్న సంస్థానాధిపతులే ప్రజాదృష్టి నెక్కువగ వాకర్షించుచుందురు. అందుచే వారి జీవితవిధానమును, పరిపాలనక్రమమును కొంత చర్చింపవలసి యున్నది.

అధిపతుల జీవిత విధానము.

సంస్థానాధిపతుని బాల్యదశ అంతఃపురములోనే గడచును. అతనికి సామాన్యముగ నెక్కుమంది సవతి తల్లులుందురు. అందుచే నతడు కడు భద్రముగ కాపాడబడుచుండును. ఏమాత్ర మేమఱినచో అతనికి ప్రాణభయము కలిగితీరును. సవతితల్లుల ఈర్ష్యకులలికై అప్పుడప్పుడు రాజకుమారు లసువులను గోల్పోవుటగూడ సంభవించుచుండును. కాని సరియగు నిదర్శనములు లేకపోవుటచే నట్టి విషయములు బయల్పడవు.

కొంచెము యుక్తాయుక్తజ్ఞాన ముదయించినది మొదలు రాజకుమారుడు కోరినకోర్కెలెల్ల నెరవేర్చబడుచుండును. దాసదాసీజన మెల్లరు అతనిని “ప్రభూ” యనుచును, “తండ్రీ” యనుచును సంబోధించుచు, కడు వినమ్రతతో నుందురు. అతడెల్లప్పుడును సేవకజనుల మధ్యమున నుండుటయేగాని, పాత్రవారితో తిరుగుట సంభవింపదు. దీనివలన సంస్థానాధీశుల బాల్యము నుండియు, దుర్వ్యసనము, నిరంకుశత్వము మున్నగువాని నలవరచుకొందురు

ఏడవయేట నతడు ప్రత్యేకముగ సంస్థానాధీశుల కేర్పడిన పాఠశాలలో నేదైన నొకదానిలో చేరును. అట్టి ప్రత్యేక విద్యాలయములు ప్రస్తుతము నాలుగున్నవి. మొదటిది రాజకోటలోని రాజకుమార కళాశాల. ఇది ౧౮౭౦-వ సం॥లో స్థాపింపబడినది. ఇది బొంబాయిరాష్ట్రములోని రాజకుమారుల నిమిత్తమై యేర్పాటు చేయబడినది. రెండవది ఆజ్మీరులోని మేయోరాజకుమార కళాశాల ఇది ౧౮౭౫-వ సం॥లో స్థాపింపబడెను. దీనిలో రాజపుత్రస్థానపు రాజకుమారులు చదువుకొందురు. మూడవది మధ్యభారతదేశపు రాజకుమారుల కొరకై ౧౮౮౧-వ సం॥లో స్థాపింపబడిన డాలీ కళాశాల. నాల్గవది. పంజాబు రాజకుమారుల నిమిత్తము ౧౮౮౬-వ సం॥లో లాహోరులో స్థాపింపబడిన ఆచిసన్ కళాశాల. ఇవిగాక, చిన్నచిన్న సంస్థానముల రాజకుమారులకొరకై ప్రత్యేకముగ నేర్పరుచు పాఠశాలలున్నవి. ఈ పాఠశాలలలో పరీక్షలు లేవు. కాని ప్రతివిద్యార్థికి యోగ్యతాపత్రములు విరివిగా లభించును. ఈ పాఠశాలలలో చదివినప్పటికి విద్యార్థులు భారతీయ విశ్వవిద్యాలయముల సాధారణపు ప్రవేశపరీక్షలో నుత్తీర్ణులగుట దుస్సాధ్యము. తమవిద్యార్థులు మహారాజులని పిలువబడిన పిదప తమకు లాభముచేయుదురన్న యుద్దేశముతో నుపాధ్యాయులు వారిని “ఇంద్రులు” చంద్రులు అని పొగడుచుందురు. ఈ నీచముఖస్తోత్రములవలన వారి కోమలహృదయసీమల నదివరకే యంకురించిన నిరంకుశత్వ బీజములు వేరుదన్ని మరింత వృద్ధిజెందును. వీనిలో చదువుటవలన రాజకుమారుల ప్రవర్తన మరింత చెడునేగాని యేమాత్రము బాగుపడదు.

దిక్కులేనిచావు.

ఈ మధ్య రాజకుమారులను విద్యాభ్యాసముకై పాశ్చాత్యదేశములకు ముఖ్యముగ ఇంగ్లండునకు పంపుట ఆచారమైనది. దీనివలనగూడ నెట్టిలాభమును కలుగుట లేదు. ఒకానొక సంస్థానమున ౧,౫౦,౦౦౦ ప్రజలను పాలింపవలసిన యొకరాకుమారుడు కొలదిదినముల క్రిందటనే విద్యాభ్యాసమునకై యింగ్లండునకు వెళ్లెను. అతడక్కడ మూడువత్సరములుండెను. ఆ మూడు వత్సరములలోను పరీక్ష లన్నింటియందును తప్పెను. దుర్వ్యసనములు చేసి తాగుబోతుగూడ నేర్చుకొనెను. అతని దుర్వర్తనను చూచి విసిగి, అతని యాంగ్లేయోపాధ్యాయుడు తానిక నుండ దలచని వాక్యమును వహింపదని స్పష్టముగ తెలిపెను. తుద కాబాలుని స్వదేశమునకు గొనివచ్చుటకై భారతదేశమునుండి ప్రత్యేకముగ నొకరు వెళ్ళవలసివచ్చెను. మరొక రాజకుమారుడు విద్యార్థము విదేశములకు వెళ్ళి సుఖసంకటములతో బాధపడుచు నొక హోటలులో దిక్కెవరు లేకుండ మరణించెను.

ఇట్లు విద్యాభ్యాసము ముగిసిన వెనుక నొక పెద్దదర్బారు జరుగును దానికి పొలిటికలు ఏజెంటుగాని, గవర్నరుగాని రాజప్రతినిధి యొక్కడుగాని రాజకుమారుని యువరాజ్య పట్టాభిషిక్తుని గావించుటకు వచ్చును. దర్బారులో సకల రాజోచితముగ, వీరిని గౌరవించెదరు, కొన్ని దిన ములు సన్మానములు గావింపబడును. అతడుకూడ వారికి కృతజ్ఞతగ నుండెదనని ప్రమాణపూర్వకముగ బోధించును. తరువాత విందులు వినోదములు మొదలగు నుత్సవములు జరుగును.

ప్రతిఫలములేని భోగస్వామ్యము

ఈ లెక్కు జరుగుచుండ రాజకుమారుని వివాహ ప్రయత్నములు జరుగును. వివాహమునకు వ్యవధినుండగనే కొన్ని మాసముల పూర్వమునుండియు ప్రయత్నములు ప్రారంభములగును. సంస్థానములోని ఆబాలగోపాలమును వివాహమహోత్సవములలో పాల్గొనవలసినదే! లేనియెడల వారు కఠినశిక్షలకు పాల్పడవలసివచ్చును. ఈ విధముగ పనిచేసినందుకు వారికి రాగిడబ్బైనను ప్రతిఫలము మాత్రము ముట్టదు. ప్రజలందరును కేవలము పనిపాటలు చేయుటతోనే సంతోషించవలెను. వారు తమ యెద్దులను, బండ్లను, ఆవులను, మేకలను, తుదకు గిన్నెలను దస్త్రములను సహితము సంస్థానమునకై ఉపయోగింపవలెను. అట్టివస్తువులను ఉపయోగించుటకు సంకోచించిన బలముపయోగించి వానిని లాగుకొనుటకు సంస్థానోద్యోగులు శంకింపరు. ఈ ఖర్చు భరించుటయే కాక ప్రజలందరును “వివాహపు చందము” అను ప్రత్యేకపు పన్నును చెల్లించుకొనవలెను

పెండ్లిపెద్ద దుబారా.

వివాహములలో రెండువిధము లున్నవి. మొదటిది రాజకుమారుడు స్వయముగ వెళ్లి వివాహము గావించుకొనుట. రెండవది అతడు తనకత్తిని పంపి వివాహము గావించుకొనుట. ఈ రెండువిధముల వివాహములలోను వేలకొలది పెద్దలు పెండ్లికై తరలి వెళ్లుదురు. వారికొరకు ప్రత్యేకముగ కొన్ని రైళ్లు ఎవరితరఫు లేకుండ నడుపబడును. ఇక వివాహమునకు ముందును, తర్వాతను జరుగు వైభవములకు లెక్కయుండదు. ఆ మేళతాళములు, ఆ వేశ్యానాట్యగానములు, ఆహారసంబారా ప్రదర్శనములు ఆ విందులు, ఆ వేడుకలు—వానిని వర్ణింప బ్రహ్మకైనను తరముకాదు.

మొదటిపెండ్లికోలాహలము అణగకముందే రెండవది.

సాధారణముగ పరిణయమైన సంవత్సరములోనే రాజకుమారుడు ద్వితీయ కళత్రమున్న యోచించుకొన ప్రారంభించును. మహారాష్ట్రక

(సశేషము.)

ముద్రాపకుడు సంపాదకుడు ప్రకాశకుడు:—నెల్లూరు వెంకట్రామానాయుడు, జమీందారీరైతు ముద్రాక్షరశాల, గాంధీపేట నెల్లూరు